epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 06 | మంగళవారం, 02 డిసెంబర్ 2025

కోరిన కోర్కెలు తీర్చే దేవుడు కొమురవెల్లి మల్లన్న జాతర కోసం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీపై రాజ'కీ'య రగడ మొదలైంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లిలో తమకు అన్యాయం జరుగుతోందని ఆ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే బీసీలు, గొల్ల కురుమలకు న్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. ఇంకో రెండు వారాల్లో మల్లన్న స్వామివారి కల్యాణం, జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలతో అసలు జాతర సజావుగా సాగుతుందా.. అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అసలే స్థానిక సంస్థలు ఎన్నికల సమయంలో ఎదురైన పరిస్థితులు ఎటు వైపు దారి తీస్తాయోనని అధికారుల్లోనూ ఆందోళన నెలకొంది.

*- మన చౌరాస్తా, జనగామ / కొమురవెల్లి,*

# మల్లన్న ఉత్సవ కమిటీపై రాజకీయం



**కొమురవెల్లి ఉత్సవ కమిటీ ఏర్పాటుపై దుమారం**

- రోజురోజుకూ ముదురుతున్న వివాదం
- కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరిగిందంటున్న గొల్ల కురుమలు
- ఈవో కార్యాలయ ముట్ట'ఢీ'కి పిలుపు.. భగ్నం చేసిన పోలీసులు..
- అసలు జాతర సవ్యంగా సాగేనా..?
- మల్లన్న భక్తుల ఆందోళన..!

2









## సర్పంచ్ గిరి @ రూ.73 లక్షలు

### నల్లగొండ జిల్లా బంగారిగడ్డలో వేలం పాట..

**నల్లగొండ, మన చౌరాస్తా :** నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేశారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలం పాట వేసింది. దీనితో రూ.73 లక్ష లకు వేలం పాటలో మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి సర్పంచ్ పదవి దక్కించుకున్నారు. దీనికి అంగీకరిస్తూ పోటీదారులు నామినేషన్ విత్ డ్రా చేసుకుంటూ ఒప్పంద పత్రంపై సంతకం చేశారు.





4 లో

## నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ పింకేష్

## మల్లన్నతో పెట్టుకుంటే మటాష్..!

- కొమురవెల్లితో కనుమరుగైన నేతలు ఎందరో..!
- అచ్చిరాని దేవస్థాన పీఠం.. ఆ తరువాత రాజకీయాలకు దూరం..

- త్వరలో...

# మల్లన్న ఉత్సవ కమిటీపై రాజకీయం



## కొమురవెల్లి ఉత్సవ కమిటీ ఏర్పాటుపై దుమారం

- రోజురోజుకూ ముదురుతున్న వివాదం
- కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరిగిందంటున్న గొల్ల కురుమలు
- ఈవో కార్యాలయ ముట్ట'ఢీ'కి పిలుపు.. భగ్నం చేసిన పోలీసులు
- అసలు జాతర సవ్యంగా సాగేనా..?
- మల్లన్న భక్తుల ఆందోళన..!








**జనగామ / కొమురవెల్లి, మన చౌరాస్తా :**

కోరిన కోర్కెలు తీర్చే దేవుడు కొమురవెల్లి మల్లన్న జాతర కోసం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీపై రాజ'కీ'య రగడ మొదలైంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లిలో తమకు అన్యాయం జరుగుతోందని ఆ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే బీసీలకు, గొల్ల కురుమలకు న్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. ఇంకో రెండు వారాల్లో మల్లన్న కల్యాణం, జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలతో అసలు జాతర సజావుగా సాగుతుందా.. అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అసలే స్థానిక సంస్థలు ఎన్నికల సమయంలో ఎదురైన ఈ పరిస్థితులు ఎటు వైపు దారి తీస్తాయోనని అధికారుల్లోనూ ఆందోళన నెలకొంది.

### అసలేం జరిగింది..

తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి కలిగిన క్షేత్రం కొమురవెల్లి మల్లన్న దేవస్థానం. ఈ దేవస్థానంలో జనవరి 14 నుంచి 18 వరకు జాతర నిర్వహించనున్నారు. ఇది కేవలం నాలుగు రోజులే అయినా.. ఏటా సంక్రాంతి తర్వాత వచ్చే ఆదివారం నుంచి 10 వారాల పాటు అంటే మార్చి ఈ జాతర కొనసాగుతోంది. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవస్థాన కమిటీ ఏర్పాటు చేసి జాతర నిర్వాహణ ఏర్పాట్లను చూశారు. ఆ తర్వాత 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లో అప్పటి పరిస్థితి నేపథ్యంలో దేవస్థాన కమిటీని ఏర్పాటు చేయకుండా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి జాతరను పూర్తి చేశారు. తర్వాత దేవస్థాన కమిటీ ఏర్పాటును కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. తాజాగా మరోసారి జాతర సమయం రావడంతో ఎప్పటిలాగే ఉత్సవ కమిటీతో జాతరను పూర్తి



చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ మేరకు ఇటీవల దేవాదాయ శాఖ కొమురవెల్లి జాతర ఉత్సవ కమిటీని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మల్లన్న సన్నిధిలో పంచాయితీ మొదలైంది. దేవాదాయ శాఖ ప్రకటించిన ఉత్సవ కమిటీలో గొల్ల కురుమలకు అన్యాయం జరిగిందని ఆ వర్గం వారు అంటున్నారు.

### కొమ్మూరిపై ఆరోపణలు..

కొమురవెల్లి జాతర ఉత్సవ కమిటీని నియమిస్తూ ఇటీవల దేవాదాయ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ కమిటీ పదవీ కాలం 10.12.2025 నుంచి 21.03.2026 వరకు ఉంటుందని అందులో పేర్కొంది. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా గంగం నర్సింహారెడ్డి, సభ్యులుగా చికిరి కొమరయ్య, మెరుగు నరేష్ గౌడ్, పల్లె మహేష్, వంగరి వరలక్ష్మి, నంగునూరి సత్యనారాయణ, కటం శ్రీనివాస్, సర్ల లింగం, పయ్యవుల ప్రవీణ్‌కుమార్ యాదవ్, అలుగల మల్లేశం, బొచ్చు ఎల్లయ్య, గొరిగె రవి నియమించింది. అయితే ఈ నియామకాన్ని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచె రాములు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేస్తున్న నేతలు, నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉత్సవ కమిటీని ప్రకటించారని మండిపడ్డారు. ఉత్సవ కమిటీ ఏర్పాటుపై స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నూతనంగా నియమించబడిన డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతికి కూడా సమాచారం లేకపోవడంవిడ్డూరంగా ఉందన్నారు. పలు పార్టీల్లో పని చేసి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని పరోక్షంగా ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ హైకమాండ్ కొమురవెల్లి చైర్మన్ పదవిని గొల్ల కురుమలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాను ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఇదిలా ఉంటే మరో వైపు కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ సేవెల్లి సంపత్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమురవెల్లి ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తమ టీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని తమకే ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తమకు దక్కాల్సిన స్థానాన్ని రెడ్లకు కేటాయిస్తూ బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. అయితే వీరి ఆరోపణలకు కాంగ్రెస్ శ్రేణులు కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చాయి. మూడు రోజుల కింద జనగామ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు బనుక శివరాజ్ యాదవ్, నల్లనాగుల శ్వేత, కాంగ్రెస్ కొమురవెల్లి అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురవెల్లిలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే గొల్ల కురుమలకు న్యాయం జరిగిందని ప్రకటించారు. మొత్తానికి కొమురవెల్లి ఉత్సవ కమిటీపై జరుగుతున్న ఈ రగడ అసలు జాతరను సజావుగా సాగనిస్తుందా..! అని మల్లన్న భక్తులు ఆందోళన చెందుతున్నారు.



### రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు..

కొమరవెల్లి మల్లన్న గొల్ల కురుమల ఆరాధ్య దైవం. ఆయన దేవస్థానం చైర్మన్ పీఠాన్ని మాకు ఇవ్వాలని గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించి మాకు కేటాయించింది. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొమురవెల్లి దేవస్థానాన్ని గొల్ల కురుమలకు ఇవ్వాలని కోరారు. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని రెడ్లకు ఇవ్వడం సరికాదు. దీనిపై ప్రభుత్వం, దేవాదాయ శాఖ వారు పుణరాలోచన చేసి వారు ప్రకటించి ఉత్సవ కమిటీలో ఉన్న ఏ గొల్ల కురుమకైనా చైర్మన్ పదవి ఇచ్చినా సంతోషం. లేదంటే రాష్ట్ర వ్యాప్యంగా ఆందోళనలు నిర్వహిస్తాం.

*- సేవెల్లి సంపత్,*
గొల్ల కురుమల రాష్ట్ర ఉపాధ్యక్షుడు



# ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

- **టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్**




**జనగామ, మన చౌరాస్తా :** నివారణ తప్ప చికిత్స లేని ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో అరికట్టి ఆమడ దూరం తరిమికొట్టవచ్చునని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ అన్నారు. సోమవారం జనగామ తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోగ నిరోధక శక్తిపై దాడి చేసే హెచ్ఐవీ విచ్చలవిడి శృంగారం వల్ల సంక్రమిస్తుందన్నారు. వ్యాధిపై అవగాహన పెంచుకుని, నిగ్రహశక్తి కలిగి ఉండాలని కోరారు. యూనియన్ ఉపాధ్యక్షుడు జి.కృష్ణ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై మాట పాటతో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎయిడ్స్‌పై నిర్వహించిన వ్యాస రచన పోటీలోని విజేతలైన పి.మణికంఠ గౌడ్ (ప్రథమ), ఇరుగు అక్షిత్ (ద్వితీయ ), బి.వికాస్ (తృతీయ)కు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు, యూనియన్ గౌరవ అద్యక్షులు ఎం.శివకుమార్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా తుంగ కౌశిక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, సభ్యులు అప్రోజ్ , ఓంకార్, అయిలా నర్సింహచారి, ఉపాధ్యాయులు పెట్లోజు సోమేశ్వరాచారి, ఉపాధ్యాయులు సైదులు, సందీప్, సల్మాన్, శంకరాచారి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## కొమురవెల్లి సీఐ ఎల్ శీను

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలలో న్యూ సెన్సులు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి భక్తులకు, యాత్రికులకు రూములు కిరాయికి ఇచ్చు యజమానులు రూముల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చేర్యాల సిఐ ఎన్ శీను సూచించారు. కార్యక్రమంలో సోమవారం సీఐ ఆయా ఇంటి యజమానులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై టి. మహేష్ పాల్గొన్నారు.



# పక్కాగా ఎన్నికల ప్రక్రియ

**వరంగల్, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పనితీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎం సి సి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి ఎం సి తదితర నోడల్ అధికారులు వారికి కేటాయించిన నిధులను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ప్రత్యేకంగా సూచించారు. మొదటి విడత నామినేషన్లు పూర్తి అయి స్కూటీని జరుగుతుందని, అదేవిధంగా రెండో విడత నామినేషన్లు మొదలైనవని, ఎన్నికల ప్రక్రియ అంతా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందును జిల్లా కలెక్టరేట్ లో నోడల్ పాయింట్ల వారిగా డ్యూటీలో కేటాయించిన సిబ్బంది అంతయు కలెక్టరేట్ లో వారి వారి ఎన్నికల డ్యూటీలు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లు చేశామని, ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ కి అందించవలసిన రోజువారి నివేదికలు అందించాలని ఈ సందర్భంగా నోడల్ అధికారులకు సూచించారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ మరియు వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంటూ ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు , సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత


**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం, గౌరాయపల్లి గ్రామంలో మాట్ల కిష్టయ్య కొద్ది రోజుల కింద మృత చెందారు. జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మురి ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం ఆదివారం కొమురవెల్లి మండలం గౌరాయపల్లి తాజా మాజీ ఎంపీటీసీ-2 కొయ్యడ రాజమణి- శ్రీనివాస్ ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేసి భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దండాల వెంకట నరసింహారెడ్డి, కొమురవెల్లి తాజా మాజీ ఎంపిటిసి-1 లింగంపల్లి కవిత-కనకరాజు, మాట్ల మురళి కుమార్, ఉపేందర్, బాల నర్సు, సురేష్ , మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు .



# వైభవంగా గీతాజయంతి వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్, శ్రీలక్ష్మీనారాయణ దేవాలయంలో భగవత్ 'గీతా జయంతి శౌర్య దినోత్సవ' వేడుకలను వైభవంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పాల్గొని శ్రీ కృష్ణుడి విగ్రహానికి ఆరాధనలు జరిపారు. దేవాలయ అర్చకులు పిట్టల రాములు స్వామి మహానీరాజనం, మహా మంత్రపుష్పం, పుష్పార్చనలు జరిపారు. అనంతరం భక్తులందరూ కలిసి భగవద్గీత పఠనం చేశారు. కార్యక్రమంలో అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని ప్రసంగించి భగవద్గీత ప్రాముఖ్యతను తెలిపారు. యువత హిందూ ధర్మ పరిరక్షకులుగా నిలవాలని సంకల్పం, ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ భగవద్గీత సకల వేద సారమని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం సాక్షాత్ నారాయణుడు శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించి మానవాళికి ధర్మాన్ని, గీతను బోధించి గీతాచార్యుడుగా నిలిచాడని అన్నారు. భగవద్గీత ప్రతీ గృహంలో తప్పక ఉండాలని, అలంకార ప్రాయం కాకుండా చదివి జీవితాన్ని సన్మార్గంలో నడవాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో భగవద్గీతను చేర్చాలని, విద్యాలయాల్లో ప్రత్యేక సంస్కృత విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శివరామ్, సనత్, ఆలయకమిటీ సభ్యులు మాడిశెట్టి రవి, వెంకన్న, కందుకూరి కైలాసం, ఉపేందర్ పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న జైళ్ల శాఖ అధికారి




**కొమురవెల్లి, మన చౌరస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామిని తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ మురళి బాబు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదాన్ని ఆయనకు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమం ఆలయ అధికారులు, ఎస్సై టి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడియంపై బీఆర్ఎస్వీ నాయకుల గరం




**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నాయకులు తీవ్రమైన పదజాలంతో ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "పార్టీ ప్రయోజనాల కోసం జీవితాంతం కేటీఆర్ నాయకత్వాన్ని మెచ్చుకుని, అదే నాయకత్వంతో పదవులు అందుకున్న వారు, ఈ రోజు రాజకీయ లాభాల కోసం నోటికి వచ్చినట్టు మాట్లాడడం ప్రజలపై అవమానం. ఈ రాజకీయ అవినీతికి ప్రతీకగా హార్పిక్, బాత్రూమ్ కడిగే బ్రష్‌ను ప్రతీకాత్మకంగా పంపించాం" అని స్పష్టం చేశారు. గతంలో చేసిన పొగడ్తలు ఇప్పుడు మర్చిపోయారా? సమావేశంలో కడియం శ్రీహరి గతంలో కేటీఆర్ పనితీరు గురించి చేసిన ప్రశంసల వీడియోలు చూపించి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు మీరే చెప్పిన మాటలు మీకే చెంపపెట్టు అయ్యే రోజులు వచ్చాయి. అప్పట్లో మీ మాటలు నిజమైతే, ఇప్పుడు మీరు మాట్లాడుతున్నది అబద్ధమవుతుంది. అప్పట్లో అబద్ధమైతే, ప్రజలను మోసగించినట్టే" అని వ్యాఖ్యానించారు. ఘనపూర్ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు సమాధానం చెప్పడానికి ధైర్యం ఉందా? నాయకులు కడియం శ్రీహరిని ఉద్దేశించి "మీ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి అమలయ్యిందా? ఓటు వేయించిన అదే ప్రజలను ఈ రోజు మీరు ఎందుకు చూడట్లేదు? మీరు ఇచ్చిన మాటలు మర్చిపోయినా, ప్రజలు మరచిపోలేదు" అని నిలదీశారు. "కారు గుర్తుపై గెలిచిన మీరు, ఇప్పుడు కాంగ్రెస్ కుర్చీలో కూర్చొని బీఆర్ఎస్‌పై విషం చిమ్మడం అనైతికం. నిజంగా ధైర్యం ఉంటే.. ముందుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి. మళ్లీ ప్రజల ముందుకు రండి. ప్రజలు ఎవరికీ తీర్పు ఇస్తారో అప్పుడు తెలుస్తుంది" అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జనగామ జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ మండల అధ్యక్షులు శశి, యాకన్న నాయకులు తరుణ్, రంజిత్, ప్రదీప్, సాయి, ఉపేందర్, విద్యా సాగర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించిన
# ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్

**జనగామ, మన చౌరాస్తా :** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ జనగామ, చిటకోడూరు మధ్య ఉన్న ప్రధాన రహదారిపై వరదల కారణంగా తెగిపోయిన (దెబ్బతిన్న) వంతెన ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ.. ఈ సమస్యను త్వరలోనే పూర్తి చేయడానికి ఎంపీ కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, బ్రిడ్జి సాధన సమితి సభ్యులు యాసారపు కర్ణాకర్, బాల్నె ఉమాపతి గౌడ్, సింగరి ప్రశాంత్, కమలాకర్ తిరుపతి యాదవ్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండలోని శ్రీచైతన్య(సీబీఎస్ఈ) పాఠశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఇందులో డాక్టర్ సుమిత్ర తిప్పాని ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి విచ్చేసి మాట్లాడారు. ఈ రోజుల్లో పెరుగుతున్న క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ రావడానికి కారకమైన హెచ్‌పీవీ వైరస్ గురించి వివరించారు. క్యాన్సర్ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డీన్ కర్ణాకర్, ప్రైమరీ ఇన్చార్జ్ షాహిన్ మేడం, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రావణి మేడం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా నర్మెట్ట మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు. వడ్లకొండ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్‌లు, వీడియో రికార్డింగ్, భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. తదుపరి నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లు, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది సమన్వయం, నియమావళి అమలు వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సుహాసిని, అధికారులు పాల్గొన్నారు.



# పడమటికేశవపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం పడమటికేశవపూర్ గ్రామంలో సోమవారం రోజు సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జంగిటి సంగీత విద్యానాథ్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థిని అభినందించారు. గ్రామ అభివృద్ధి పథంలో తన సేవలను అంకితం చేస్తానని ఈ సందర్భంగా సంగీత విద్యానాథ్ తెలిపారు.




# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**జనగాం , మన చౌరాస్తా :** మత్తు పదార్థాల వ్యసన నివారణ, పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు, మహిళా అభివృద్ధి సంస్థ ( DDAC) సంస్థ సంయుక్తముగా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్ల్యూడీఎస్‌డీడీఏసీ ప్రెసిడెంట్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలకృష్ణ మట్లాడుతూ హెచ్ఐవీ బాధితుల సంరక్షణ, వారి మానసిక ఆరోగ్యం, పునరావాస కేంద్రం యొక్క పనితీరు గురించి వివరించారు.



## మద్దూర్‌లో మానవహారం..

**మద్దూరు, మన చౌరాస్తా :** మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులతో ర్యాలీని నిర్వహించి చౌరస్తాలో మానవ హారంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి, హెచ్ఐవి అనే వైరస్ ద్వారా సోకుతుందని, దీని ద్వారా మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి మనిషికి రకరకాల జబ్బులు సోకి చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధిపతి శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**